
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 రాజన్న సిరిసిల్ల
గురువారం | 3-8-2017




రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు వాడొద్దు..


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- 24 గంటల కరెంట్ వద్దంటున్నారు..
- రైతుల మనోభావాలకు అనుగుణంగా సరఫరా
- ఎగువ మానేరు జలకళతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలం
- వీర్నపల్లిలో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు
- పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు

9

మృత్యు శకటాలు



- ప్రజల ఉసురు తీస్తున్న ఇసుకలారీలు
- నెల తిరగక ముందే మరొక రైతు బలి
- జూలై 2న నేరెళ్లలో భూమయ్య... ఆగస్టు 2న పోత్గల్‌లో శంకరయ్య మృతి
- జిల్లా నుంచి వందలాది ఇసుక లారీలతో జనం ఇబ్బందులు
- జిల్లాలో 8 నెలల్లో 125 ప్రమాదాలు..

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9

ఇసుక లారీలు మృత్యు శకటాలుగా మారుతున్నాయి. జూలై 2న నేరెళ్లలో భూమయ్య లారీ ఢీకొని మృతిచెందడం.. గ్రామస్థులు లారీలను తగలెబట్టడం.. పోలీసులు అమాయకులను చిత్రహింసలు పెట్టిన వైనంపై జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ సంఘటన మరువకముందే బుధవారం ముస్తాబాద్ మండల గన్నెవానిపల్లెకు చెందిన గన్నె శంకరయ్య (60) అనే రైతును ఇసుక లారీ ఢీకొనడంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇసుక లారీల వల్ల జిల్లాలో 8 నెలల్లో 125 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నెల తేడాతో ఇద్దరు రైతులు మృత్యువాతపడడంతో జనంలో ఆందోళన, ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

ఇసుక లారీ ఢీకొని రైతు మృతి..

- గన్నెవానిపల్లెలో విషాదం

7


శంకరయ్య మృతదేహం


భూమయ్య మృతదేహం ఫైల్

‘ఉపాధి’తో అభివృద్ధికి బాటలు..

- ఉపాధిహామీతో గ్రామాల అభివృద్ధి
- పథకాల సద్వినియోగంతో సత్ఫలితాలు
- పథకాలతో కూలీలకు పని దినాల కల్పన

◆ వేములవాడ టౌన్

20


ఉపాధిపనుల్లో కూలీలు(ఫైల్)


జైలు నుంచి విడుదలై మాట్లాడుతున్న నేరెళ్ల బాధితులు

కట్టలు తెంచుకున్న కన్నీళ్లు

- నేరెళ్ల ఘటన బాధితులు 8 మంది విడుదల
- కరీంనగర్ జైలు వద్ద కుటుంబ సభ్యుల ఉద్వేగం
- 28 రోజుల తర్వాత కూడా మానని గాయాలు
- బాధితులను ఓదార్చిన బండి సంజయ్, పొన్నం ప్రభాకర్
- వేములవాడలో నెల రోజుల వసతి, భోజనం ఏర్పాటు చేసిన ప్రతాపరామకృష్ణ




గాయాలు చూపిస్తున్న బాధితులు

7

దళారులకు చెరువులను లీజుకు ఇస్తే

సొసైటీలను రద్దు చేస్తాం

● జిల్లా మత్స్య అధికారి మల్లేశం



ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: జిల్లాలో ఉన్న చెరువులు, కుంటల్లో చేపలు పెంచుకునే జీవనోపాధి పొందేందుకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రభుత్వంలీజుకు ఇస్తున్నదని వాటిని మధ్య దళారులకు ఇస్తే సొసైటీల లీజులనురద్దు చేస్తామని జిల్లా మత్స్య అధికారి మల్లేశం అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఎన్ని చెరువులు, ఎన్ని సొసైటీలు ఉన్నాయి?

అధికారి: జిల్లాలో 123 పెద్ద చెరువులు శాఖ పరిధిలో, 438 చెరువులు, కుంటలు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్నాయి. 123 పెద్ద చెరువుల్లో చేపలు పెంచుకునేందుకుగాను సొసైటీలకు ప్రతియేటా లీజుకు ఇస్తాము.జిల్లాలో 124 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఈసంఘాల్లో 6,726 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఈయేడాది ఎన్ని చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నారు?

అధికారి: ఈసంవత్సరం జిల్లాలో ఉన్న 123 చెరువులతోపాటు పీఆర్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల్లో ఉచితంగా చేపపిల్లల ను పోయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 68 లక్షల 60వేలచేప పిల్లలకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాము. గత ఏడాది 24 లక్షల 72 వేల చేప పిల్లలను శాఖ పరిధిలో ని చెరువులో పోయగా,ఇప్పటివరకు 13 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది.ఇది మత్స్యకారులకు ఎంతోమేలు చేస్తున్నది.

ఆంధ్రజ్యోతి: చెరువులను మధ్య దళారులకు లీజుకు ఇస్తున్నారు కదా?

అధికారి: చెరువులను మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు మధ్య దళారులకు లీజుకు ఇచ్చినట్లుగా తమ దృష్టికి రాలేదని ఎవరూ కూడా ఫిర్యాదులు చేయలేదు. ఎవరైనా చెరువులను లీజుకు ఇచ్చినట్లయితే ఆ సొసైటీల లీజులను రద్దు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎన్‌సీడీసీ ద్వారా జిల్లాకు ఎన్ని కోట్లు వస్తాయి..?

అధికారి: జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచిమత్స్యకారులకు మరింత ఉత్పాదనలు కల్పించేందుకు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాకు ఎన్‌సీడీసీ ద్వారా 29 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది.ఈనిధులను రెండేళ్లలో వెచ్చించాల్సి ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ఎల్లంపల్లి ప్రాజెక్టులో కేజీ కల్చర్ చేపడుతున్నారా?

అధికారి: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో చేపలు పట్టుకొని ఉపాధి పొందేందుకు 500 మందికి లైసెన్సులు జారీ చేశాం. వేమునూరు, పొట్యాల వద్ద కేజీకల్చర్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఐస్‌ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజీ, మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నారా?

అధికారి: కోల్డ్‌స్టోరేజీ, ఐస్‌ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. పెద్దపల్లి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, రామగుండంలో చేపల మార్కెట్ల కోసం ప్రతిపాదనలు పంపగా రామగుండంలో ఏర్పాటుకు 10 లక్షలు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారా?

అధికారి: సొసైటీల్లో సభ్యులుగా చేరిన వారికి బీమా సౌకర్యం వర్తిస్తుంది. దీనికి సభ్యులు తమతోపాటు వారసుల ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులను అందజేస్తే ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తాం. ప్రమాదవశాత్తు మృతిచెందే వారికి 3 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించేవారు. ఇప్పుడు దానిని 6 లక్షలకు పెంచారు.

నవతరం రాఖీలు..





- బాహుబలి, క్రికెట్, మిక్కీమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో లభ్యం
- అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్
- మార్కెట్లో జోరుగా వ్యాపారం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచేది రక్షా బంధన్. శ్రావణమాసంలో ప్రత్యేకంగా ప్రేమానుబంధాన్ని చాటే పండుగ రాఖీ. సోదరుడికి తన చెల్లెల్లు, అక్కలు కట్టే కంకణంతో ఎంతో రక్షణ కలుగుతుందని విశ్వసిస్తారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు రాఖీలు మార్కెట్లో ప్రస్తుతం పోటెత్తుతున్నాయి. జనాలు కూడా వాటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. క్రీస్తుపూర్వం 326లో గ్రీకు సామ్రాజ్యాధినేత, మహావీరుడైన అలెగ్జాండర్ నుంచి మొదలుకొని 16వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి హుమాయున్ వరకు ఈరక్ష దీక్షకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చినట్లు చరిత్రలో ఉంది. అనేకపురాణ గాథలు కూడా రాఖీ పండుగ ప్రత్యేకతను చాటాయి.కౌరవుల చేత జూదంలో ఓడిన పాండవులు ద్రౌపదిని సైతం కోల్పోతారు. దుర్యోధనుడు ద్రౌపదిని నిండు సభకు రప్పించి వస్త్రాపహరణకు పాల్పడుతాడు. ఆ సమయంలో కృష్ణుడు ఆమెను కాపాడుతాడు. ద్రౌపది ఒకసారి కృష్ణుడికి రాఖీ కట్టినందుకే ఆబంధం అలా ముడిపడిందని చెప్పుకుంటారు.

మొదలైన అమ్మకాలు....

అన్నాతమ్ముళ్ల క్షేమాన్ని కోరుతూ అక్కచెల్లెళ్లు ఘనంగా రాఖీ పండుగను జరుపుకుంటారు. రాఖీల కొనుగోళ్ల సందడి జిల్లాలో నెలకొంది. జిల్లావ్యాప్తంగా రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు కూడా వెలిశాయి. పశ్చిమ బెంగల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రత్యేక స్టాల్స్‌తో పాటు చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడల్లో సైతం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈసారి రాఖీలు అనేక డిజైన్లలో దర్శన మిస్తున్నాయి.రుద్రక్ష, స్టోన్ రాఖీలుప్రత్యేకంగా నిలుస్తు న్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలుమార్కెట్లోకి వచ్చాయి. అన్నకు రాఖీ, వదినకు రింగు ప్యాకెట్ రాఖీలు కూడావచ్చాయి. గ్రీటింగ్‌తోపాటు, రాఖీల అమ్మకాలు కూడా ఊపందుకున్నాయి. పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు కట్టుకునేవారు. ఈసారి కూడా మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్లో రూ.50ల నుంచిరూ.100 విలువ చేసే పెద్ద రాఖీల అమ్మకాలు జరుగుతున్నాయి. చిన్నపిల్లలను ఆకర్షించే విధంగా 10రూపాయల నుంచి 30రూపాయల వరకు క్రికెట్, మిక్కీమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో కూడా రాఖీలు వచ్చాయి. స్టోన్ రాఖీలు, లైటింగ్ రాఖీలు రూ.25 నుంచి రూ.300 వరకు లభిస్తున్నాయి. 1గ్రాము బంగారంతో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి.ఉమ్మడి జిల్లాలో దాదాపు 5 కోట్ల రూపాయల వరకు రాఖీ వ్యాపారం జరుగుతోందని వ్యాపారులు తెలుపుతున్నారు. ఆగస్టు 7న రాఖీ పండుగ ఉన్నప్పటికీముందస్తుగానే కొనుగోళ్లు చేస్తున్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్లే వీలు లేకపోవడంతో కొరియర్, పోస్టులద్వారా పంపించడం కోసం కొనుగోళ్లు సాగిస్తున్నారు.




రాఖీలు కొనుగోళ్లు చేస్తున్న వినియోగదార్లు









పలు డిజైన్ల రాఖీలు

పదేళ్లుగా వ్యాపారం చేస్తున్నాం...

● కలకుంట్ల కవిత, వేణు

సిరిసిల్లలో రాఖీల అమ్మకాలు పదేళ్లుగా జరుపుతున్నాం.ఇతర రాష్ట్రాల నుంచి ఆధునిక డిజైన్లతోఉన్న రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు జరిపిస్తాం.టెడ్డీబేర్ బొమ్మల రాఖీలు ప్రత్యేకంగా వచ్చాయి. పది రూపాయల నుంచి 500 వరకు రాఖీలు ఉన్నాయి.







ఫ్యాషన్ రాఖీలపై ఆసక్తి

● సాయిలత

ఫ్యాషన్‌గా ఉండే రాఖీలపై ఆసక్తి చూపుతున్నారు. సీజనల్ వ్యాపారమైనా బాగానే ఉంటుంది. సోదరభావం పెంపొందించే రాఖీల అమ్మకాలు ఇష్టపడి కొంటారు. రుద్రాక్షతో తయారు చేసిన రాఖీలతోపాటు స్టోన్ రాఖీలు, పిల్లలకు ఇష్టమైనవి. బహుబలి బొమ్మల రాఖీలు కొనుగోలు చేస్తున్నారు.



కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20

అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500

సాయిబాబా స్వామి వ్రతము - రూ.500

టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200

పెద్ద వాహన పూజ - రూ.150

ద్విచక్ర వాహన పూజ - రూ. 50

ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

పాన్ నంబర్ లేకున్నా రిటైర్‌మెంట్ ప్రయోజనాలు

● టీసీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి రవీందర్

సిరిసిల్ల టౌన్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలో ఉన్న ఉద్యోగులకు పాన్ నెంబర్ లేకున్నా రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్‌ను పొందకుండా పదవీ విరమణ పొందిన, చనిపోయిన, రాజీనామా చేసిన వారి రిటైర్‌మెంట్ ప్రయోజనాలు ఉంటాయి. రిటైర్‌మెంట్ ప్రయోజనాలను విడుదల చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులైన ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను అమలు చేస్తున్నారు. దీని ప్రకారం ఉద్యోగుల బేసిక్ వేతనం, డీఏ నుంచి 10 శాతం తీసుకొని దానికి రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను కలుపుతాయి.పాన్‌నెంబర్ పొందనివారు రిటైరైనా, మరణించినా రిటైర్‌మెంట్ ఆర్డర్ లేదా మరణ ధ్రువీకరణ పత్రం, సర్వీస్ బుక్ ప్రకారం నామిని వివరాలు, వారసత్వ ధ్రువీకరణ పతం, బ్యాంక్ ఖాతా వివరాలు, టీఎస్ ఫైనాన్షియల్ కోడ్‌ప్రకారం ఇండెమ్నిటి బాండ్ సమర్పించాలి. ఉద్యోగుల వాటాకు మ్యాచింగ్ గ్రాంట్‌ను కలిపి 8.5 శాతం వడ్డీతో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.



ఉద్యోగి వాయిస్

జన తిరుగుబాటు తప్పదు

● మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : ఇసుక మాఫియా లారీలను ఆపకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఇసుక లారీ ఢీకొని ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెకు చెందిన శంకరయ్య అనే రైతు మృతి చెందడంతో ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శంకరయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియా లారీలను యథేచ్ఛగా అనుమతిస్తూ గ్రామాల్లోని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రభుత్వంపై ప్రజలు తిరుగబడే రోజు త్వరలో వస్తుందని అన్నారు. ఇసుక తవ్వకాన్ని స్థానిక ఇండ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతించాలని అన్నారు. లారీల ద్వారా ఓవర్‌లోడ్‌తో ఇసుకను హైదరాబాద్ తదితర పట్టణాలకు కమర్షియల్ అవసరాలకు తరలించడం వెంటనే నిలిపివేయాలని అన్నారు. శంకరయ్య ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. నేరెళ్ల సంఘటనతో ప్రభుత్వానికి కనువిప్పు కలుగలేదని ఇసుకపై రూ. 400 కోట్లు ఆదాయం వస్తోందని ప్రగాల్భాలు చెబుతున్న ప్రభుత్వం ఇంకెంత మందిని చంపితే కళ్లు తెరుస్తుందో అర్థం కావడంలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇసుకపై వచ్చే డబ్బులపై ఆశపడక ప్రజా సంక్షేమం కోసం ఇసుక కమర్షియల్ ట్రాన్స్‌పోర్ట్‌ను నిలిపివేయాలని అన్నారు.

కిచెన్ షెడ్డు నిర్మాణం చేపట్టాలి

● కలెక్టర్ కృష్ణభాస్కర్



పాఠశాల ఆవరణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



బోర్ బావిని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : వీర్నపల్లి రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అకస్మికంగా తనిఖీ చేసి శాశ్వత కిచెన్ షెడ్డు లేకపోవడంతో నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు. బాలికలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా బోర్ బావిని మరింత లోతుగా తవ్వించాలని పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఎంపీడీవో చిరంజీవి, ఎంఈవో రాజయ్యలు ఉన్నారు.

స్మృతివనం కోసం స్థల పరిశీలన



స్మృతివనం కోసం స్థలం పరిశీలిస్తున్న ఈఈ భద్రయ్య తదితరులు

వేములవాడ : స్మృతివనం (స్మశానవాటిక) నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భద్రయ్య, డీఈ సుధాకర్ బుధవారం పరిశీలించారు. రెండవ బైపాస్ రోడ్డులో గతంలో ప్రతిపాదించిన స్థలంలో రోడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో వారు స్థలాన్ని పరిశీలించారు. స్మృతివనం నిర్మాణాకి రూ. 70 లక్షలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నగరపంచాయతీ ఏఈలు నర్సింహస్వామి, శ్రవణ్‌కుమార్, టిఆర్‌ఎస్ నాయకులు నామాల లక్ష్మీరాజం, ఎర్రం మహేశ్, కాంగ్రెస్ నాయకుడు నరాల శేఖర్ ఈ సందర్భంగా వారి వెంట ఉన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం కేసీఆర్

● ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సంకే రవిశంకర్

సిరిసిల్ల రూరల్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటున్నాడని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సంకె రవిశంకర్ అన్నారు. సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన బూర నర్సయ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం తండ్రి లింగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. నేరెళ్ల సంఘటనపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్ రాజు, మాజీ అధ్యక్షుడు దేవయ్య, యూత్ నాయకులు బూర తిరుపతి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న సంకే రవిశంకర్

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

● ఆలయ ఈవో దూస రాజేశ్వర్



కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఈఎస్ఐ ఆరోగ్య సిబ్బంది

వేములవాడ : కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి దూస రాజేశ్వర్ అన్నారు. రాజన్న ఆలయంలోని వివిధ విభాగాలలో కాంట్రాక్టరు వద్ద పనిచేస్తున్న కార్మికులకు వరంగల్ ఈఎస్ఐ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి సుమారు 50 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో దూస రాజేశ్వర్ మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు దేవస్థానం తరుపున కృషి చేస్తామని అన్నారు. లడ్డు తయారీ విభాగం సూపరింటెండెంట్ నామాల రాజేందర్, కాంట్రాక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ చేరుకున్న నేరెళ్ల బాధితులు



కరీంనగర్ జైలు నుంచి వేములవాడకు వెళ్తున్న నేరెళ్ల బాధితులు





గాయాలను చూపుతున్న నేరెళ్ల బాధితులు



విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ నేత బండిసంజయ్

వేములవాడ : జిల్లా జైలు నుంచి విడుదలైన బస్ దహనం ఘటన బాధితులు బుధవారం రాత్రి వేములవాడ చేరుకున్నారు. బెయిలుపై విడుదలయిన నాటి నుంచి నెల రోజుల పాటు వేములవాడ పట్టణంలో నివాసముండాలని, కోర్టు అనుమతి లేకుండా వేములవాడ విడిచి వెళ్లరాదని కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం సాయంత్రం కరీంనగర్ జిల్లా జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన బాధితులు రాత్రి పది గంటల సమయంలో వేములవాడకు చేరుకున్నారు.

వసతి ఏర్పాటు చేసిన బీజేపీ నేతలు

బెయిలుపై జైలు నుంచి బయటకు వచ్చిన బాధితులకు బీజేపీ నేతలు బస, భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. బద్దిపోచమ్మ వీధిలోని బీజేపీ కార్యాలయం సమీపంలోని ఓ ప్రైవేటు లాడ్జీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ వీరి కోసం ఎనిమిది గదులు ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకులే భోజనం సమకూర్చారు. వేములవాడ చేరుకున్న వీరికి ప్రతాప రామకృష్ణ తదితరులు స్వాగతం పలికారు.

బాధితులను పరామర్శించనున్న మురళీధర్‌రావు

నేరెళ్ల ఘటన బాధితులను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు గురువారం పరామర్శిస్తారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ వెల్లడించారు.

దమ్మన్నపేటలో తల్లిపాల వారోత్సవాలు

గంభీరావుపేట : మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకుని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలలో బిడ్డకు కావాల్సిన పోషకాలు ఉంటాయని పేర్కొన్నారు. పిల్లలకు తల్లిపాల అవసరం ఎంతో ఉంటుందని, తల్లిపాలల్లో రోగనిరోధక పాళ్లు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈరవేణి వనిత, అంగన్‌వాడీ టీచర్లు కముంద, తార, మమత, రేణుక, రజిత, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

ఎక్కడానికి ఎనగందల్.. దూకడానికి మానేరు డ్యాం

● ముఖ్య నాయకుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆరోపణ



సిరిసిల్లలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల టౌన్ : టీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనతో కరీంనగర్‌కు ఎక్కడానికి ఎనగందల్.. దూకడానికి మానేరు డ్యాంను మిగిల్చిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీనిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్ష వాల్ పోస్టర్‌ను కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్‌కు మంజూరైన హర్టికల్చర్ యూనివర్సిటీ గజ్వేల్‌కు, లెదర్ పార్క్ స్టేషన్ ఘన్‌పూర్‌కు, టెక్స్‌టైల్ జోన్‌ను వరంగల్‌కు, సైనిక్ స్కూల్ వరంగల్‌కు, ఐటీ పార్క్ ఖమ్మంకు తరలివెళ్లాయని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి పునర్జన్మను ఇచ్చిన కరీంనగర్ జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడం కోసం తన చర్మం వలిచి చెప్పులు కుట్టిస్తానని అన్న కేసీఆర్ కరీంనగర్ మాత్రం ఏడు ముక్కలు చేసి బాహుబలిగా, చారిత్రాత్మకంగా కరీంనగర్ జిల్లాకు ప్రాముఖ్యతను తగ్గించారని ఈ ప్రాంత ప్రజల రుణాన్ని కేసీఆర్ ఈ విధంగా తీర్చుకున్నాడని ఎద్దేవా చేశారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాల కరీంనగర్‌లో ఏర్పాటు చేయడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం 500 పడకల ఆసుపత్రి ఉందని 2013లో నాటి జిల్లా కలెక్టర్ స్మితాసబర్వాల్ మానేరు డ్యాం వద్ద ఉన్న శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 20 ఎకరాల భూమిని అప్పగించడం జరిగిందని అన్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ అభివృద్ధిపై చూపిస్తున్న సవితి ప్రేమను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2014 ఆగస్టు 5న ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని విస్మరించారని తక్షణమే ప్రభుత్వ మెడికల్ కళాశాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరాచౌక్ వద్ద టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్షను చేపట్టనున్నారని తెలిపారు.

పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్షకు జిల్లాలోని మేధావులు, విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చంద్రంపేట ఎంపీటీసీ సూర దేవరాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మడుపు శ్రీదేవి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, కోశాధికారి ఎం లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు వావిలాల ఆనందం, కాసర్ల వెంకటేశ్, కార్యదర్శి కాసర్ల రాజు,ఎస్సీ సెల్ సభ్యుడు నాలుక సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకుడు పైస ఆంజనేయులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు అమీర్, సమీద్, కార్యాలయం ఇంఛార్జి సత్యం తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట : శాతవహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ప్రథమ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల లో ఎల్లరెడ్డిపేటలోని గ్రాయత్రి డిగ్రీకళాశాలకు చెందిన విద్యార్థినిలు బియస్‌సి యంపిసియస్‌లో జిలెల్ల నిఖిత, లింగాల శృతిలు 10కి 10గాను జీపీఏ పాయింట్స్ సాధించి యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్‌రెడ్డి తెలిపారు. 9 పాయింట్స్ పైనా 54 మంది విద్యార్థులు జీపీఏ సాధించడం పట్ల విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించింది. అదేవిధంగా శ్రీ వివేకానంద విద్యార్థులు సైతం విజయఢంకా మోగించారు. సిమా నిషాల్ పదికి 10పాయింట్లు సాధించగా బి.బిందు ప్రియ 9.8 సాధించింది. దీంతో వివేకానంద విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో బాణసంచా పేల్చి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. మరియు ఇతర విభాగాల్లోనూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కాళాశాల ప్రిన్సిపల్ తిరుపతి డైరెక్టర్లు సదానందం, కుమారస్వామి, బి.రాజయ్య, సత్యం రెడ్డి వారిని అభినందించారు.

జూకీ కేంద్రం ప్రారంభం



జూకీ మిషన్ పనితీరును పరిశీలిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లో బింగి ఇజ్జగిరి జూకీ కేంద్రంను ఏర్పాటు చేయగా బుధవారం వెలుమ సంక్షేమ మండలి డివిజన్ అధ్యక్షుడు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగారావు ప్రారంభించారు. అనంతరం జూకీ మిషన్ల పనితీరును మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. సిరిసిల్లలో ఎక్కువ మంది మహిళలు బీడీ పరిశ్రమలపై ఆధారపడ్డారని, బీడీలు బంద్ అవుతుండడంతో ఉపాధిని కోల్పోతున్నారని అన్నారు. ఉపాధిని కోల్పోతున్న మహిళలు జూకీ కేంద్రాల వల్ల ఆధునీకరణలో ప్రత్యామ్నాయ జీవనంలోకి వెళ్తున్నారని అన్నారు. 20 జూకీ మిషన్లను ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఇజ్జగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, గ్రంథాలయం జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్ మంచె శ్రీనివాస్, సెస్ మాజీ వైస్ చైర్మన్ గూడూరి ప్రవీన్, టీఆర్ఎస్ నాయకులు సామల దేవదాస్, గడ్డం భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం మెనూ తనిఖీ..



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ

తంగళ్లపల్లి: మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీసి వండిన వంటకాలను ఎంపీపీ జుపెల్లి శ్రీలత శ్రీనాథ్‌రావు పరిశీలించారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్మాహ్న భోజనం వంటకాలను ఎంపీపీ జుపెల్లి శ్రీలత, ఎంఈవో రాంచందర్‌రావులు తనిఖీ చేశారు. పాఠశాల మెనుపై ఆరా తీసి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని మధ్యాహ్న భోజన నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వండిన వంటకాలు మెను ప్రకారం ఉన్నాయా అని పరిశీలించారు. సాంబారులో పప్పు ఎంత వాడుతున్నారు..విద్యార్థుల సంఖ్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

తప్పిపోయిన పసివాడు..

● తల్లి ఒడికి చేర్చిన ఉపాధ్యాయులు

సిరిసిల్ల టౌన్ : మూడు సంవత్సరాలు కూడా నిండని పసివాడు తప్పిపోయాడు. ఇంటి దారి తెలియక బుధవారం సిరిసిల్ల పట్టణం నుంచి బోనాలకు వెళ్లే దారి పట్టాడు. పసివాడు ఏడుస్తూ రోడ్డుపై వెళ్తుండడంతో వెంకంపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గమనించి వివరాల కోసం ప్రయత్నించారు. ఎట్టకేలకు రెండు గంటల తర్వాత వివరాలు సేకరించి ఉపాధ్యాయులు తల్లి ఒడికి చేర్చారు. వివరాల్లోకెళ్లితే.. సిరిసిల్ల పట్టణం సర్దార్‌నగర్‌కు చెందిన పండుగ స్వామి కూతురు రమ్య కొడుకైన కిష్టపురం అక్షిత్ కుమార్ (3) తాత వద్దే ఉంటున్నాడు. వారం రోజుల క్రితం సర్దార్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్చాడు. బుధవారం సిద్దిపేటలో ఉంటున్న కూతురు రమ్య రావడంతో అక్షిత్‌కుమార్ అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లడానికి ఇష్టపడకపోవడంతో బలవంతంగా పంపించారు. మూత్రం కోసం బయటకు వచ్చిన అక్షిత్‌కుమార్ ఏడుస్తూ రోడ్డు బాట పట్టాడు. ఇది గమనించిన వెంకంపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాలుడిని బుజ్జగించి వివరాల తెలుసుకొని తల్లి వద్దకు చేర్చారు. తప్పిపోయిన కొడుకుని అప్పగించిన ఉపాధ్యాయులకు ఆ తల్లి కృతజ్ఞతలు తెలిపింది.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఇసుక లారీ: తప్పిన ప్రమాదం



ప్రమాదంలో ధ్వంసమైన బస్సు

సిరిసిల్ల రూరల్ : మండలంలోని చంద్రంపేట చౌరస్తాలో బుధవారం ఆర్టీసీ బ స్సును ఇసుక లారీ ఢీకొట్టిం ది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం దెబ్బతినగా ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. సిరిసిల్ల ఆర్టీసీ డి పోకు చెందిన అద్దె బస్సు టీఎస్ 02 యూబీ 1051 అనే నెంబర్ గల బస్సు కనగర్తి నుంచి సిరిసిల్లకు వస్తుండగా చంద్రంపేట చౌరస్తాలో రోడ్డు దాటుతున్న క్రమంలో కొదురుపాక నుంచి ఇసుకతో కామారెడ్డి వెళ్తున్న ఏపీ 10 టీఎక్స్ 3655 నెంబర్ గల లారీ వేగంగా వస్తూ ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం దెబ్బతింది. బస్సులో 50 మంది ప్రయాణికులతో పాటు కళాశాల, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉన్నారు. రోడ్డుకు ఇరువైపుల స్పీడ్ బ్రేకర్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు.


'పర్యావరణ సమతుల్యానికి పాటుపడాలి..'



మొక్కలు నాటుతున్న శ్రీనివాసరావు

సిరిసిల్ల టౌన్ : పర్యావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం 21వ వార్డు బీవై నగర్‌లో సిరిసిల్ల పోలీస్ శాఖ, భారతీయ జనతా పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా వార్డులు సీఐ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ గడ్డం లత, బీజేపీ నాయకులు, విద్యార్థులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, ఏఎస్ఐ రాంచంద్రంగౌడ్,మాజీ కౌన్సిలర్ దేవుల పల్లి రాజమల్లు, నాయకులు మంచికట్ల భాస్కర్, బోగ వెంకటేశ్వర్లు, వెల్ది చక్రపాణి, గుండెల్లి వేణు, సామల జగన్, వెల్గం రోజా తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం....



రహదారి పక్కనే ఎండిపోయిన చెట్టు

ఎల్లారెడ్డిపేట : పచ్చని చెట్లన్నీ రోడ్డు విస్తరణలతో విచ్చలవిడిగా నరికేస్తున్నారు. మహామహా వృక్షాలన్నీ రంపం కోతలతో నేల కూలుతు న్నాయి. రాచర్ల గొల్లపల్లి ప్రాంతంలో ఓ చెట్టు పూర్తిగా ఎండి పో యింది. కూకటి వేళ్లు నానేంత వర్షం పడితే చెట్టు కుంగిపోయి ఏ క్షణాన మీద పడుతుందోనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఒకవేళ అదే జరిగితే ఎంతమంది ప్రాణాలు తీస్తుందో అని ఆవేదన చెందు తున్నారు. పచ్చని చెట్లను నరికేస్తున్న అధికారులకు ఈ మోడు వారిన చెట్టు ఎందుకు కనిపించడం లేదోనని పలువురు చర్చిం చుకుంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

5, 6 తేదీల్లో ఎస్‌జీఎఫ్ క్రీడలు

కోనరావుపేట: మండల కేంద్రంలో ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో దూస రఘుపతి తెలిపారు. కోనరావుపేటలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోనరావుపేట మండల కేంద్రంలో 5, 6 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలురు, బాలికలకు 14, 17 సంవత్సరాల్లోపు వారికి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో సెలెక్షన్స్ ఉంటాయన్నారు. ఇందులో 9, 10 చదివే విద్యార్థులు అర్హులని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం పీడీ వీరస్వామి సెల్: 94918 18014 సంప్రదించాలని సూచించారు.

'పొన్నం' నిరవధిక దీక్షకు కదలి రండి..

● ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడ టౌన్: సీఎం కేసీఆర్ కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చి అమలును మరిచాడని, వెంటనే కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టే నిరవధిక దీక్షకు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కదలిరావాలని వేములవాడ ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి కోరారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం రాజు ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పొన్నం ప్రభాకర్ చేపట్టే నిరవధిక దీక్షకు వేములవాడ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5వ తేదీన కరీంనగర్‌లోని ఇందిరాచౌక్‌లో చేపట్టే నిరవధిక దీక్షను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది నవీన్, ముడికే చంద్రశేఖర్, చిలువేరి శ్రీనివాస్, ముత్త మహేష్, ఎలిజబెత్, దుర్మిట్ల వెంకట్‌రెడ్డి, మ్యాకల శ్రీనివాస్, వేముల నాగరాజు, సోమినేని భాలు, పోరెడ్డి నర్సయ్య, కట్ట తిరుపతి తదితరులు ఉన్నారు.

'నిరవధిక దీక్షను విజయవంతం చేయండి'

రుద్రంగి: ఈ నెల 5న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టనున్న నిరవధిక దీక్షను విజయవంతం చేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం కుమార్ కోరారు. రుద్రంగిలో బుధవారం దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మారం పెల్లి రాజుకుమార్, ఒద్యారపు ఆనంద్, అంజయ్యగౌడ్, రమేష్, దయ్యాల గణేష్, నందు, నాగరాజు, కార్తీక్, మహిపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'దీక్షకు మేధావులు తరలిరావాలి'

చందుర్తి: మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని చేపడుతున్న నిరవధిక దీక్షకు మేధావులు మద్దతు తెలుపాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం కుమార్ కోరారు. చందుర్తి మండల కేంద్రంలో దీక్ష పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న కరీంనగర్‌లో చేపట్టే నిరవధిక దీక్షకు మేధావులు, విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరి మధు, ముస్కు పద్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

'దీక్షకు తరలిరండి'

వేములవాడ: కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తలపెట్టిన నిరవధిక దీక్షకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు వేములవాడ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం దీక్ష పోస్టర్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు


తిప్పాపూర్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముడికె చంద్రశేఖర్, చిలుక రమేశ్, పాత సత్యలక్ష్మి, సగ్గు పద్మ, కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'దీక్షను విజయవంతం చేయాలి'

బోయినపల్లి: కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ చేపట్టే నిరవధిక దీక్షను విజయవంతం చేయాలని బోయినపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు పులి లక్ష్మీపతిగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంబ లక్ష్మీరాజం అన్నారు. బోయినపల్లిలో బుధవారం దీక్ష పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్న సీఎం కేసీఆర్ మాట తప్పాడన్నారు. ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తెలంగాణ వాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్‌బాబు, వెంకటేశ్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో మానసికోల్లాసం'


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో సురేష్

వేములవాడ టౌన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని వేములవాడ ఎంఈవో కోయలకారి సురేష్ అన్నారు. వేములవాడ మండలం శాత్రాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఎస్‌జీఎఫ్ క్రీడల్లో వేములవాడ అర్బన్ మండలంలోని 12 పాఠశాలల్లో నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నార న్నారు. అనంతరం బాలికలకు కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మధుకర్, పీడీ హమీద్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, ప్రేమలత, జగన్, అంజయ్య, లక్ష్మణ్, సదానందం, మురళీకృష్ణ, దేవేందర్, చంద్రశేఖర్, బాలచందర్, ఖుద్దూష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత: ఎస్‌ఐ రమేశ్


మొక్కలు నాటుతున్న ఎస్‌ఐ రమేశ్

కోనరావుపేట: మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని కోనరావుపేట ఎస్‌ఐ రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవి సంపద మానవ మనుగడకు జీవనాధారమని, ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడో విడత హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ దేవరకొండ తిరుపతి, వికలాంగుల మండల అధ్యక్షుడు మన్మోహన్, వికలాంగులు పల్లం లింగయ్య, శంకర్, సుధాకర్, హరీశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం'

కోనరావుపేట: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఏఎన్‌ఎం పద్మ అన్నారు. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, సుద్దాల గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టిస్తే బిడ్డ ఎదుగుదల, మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీశ్వరి, మరియ, నర్సవ్వ, ఏఎన్‌ఎం కవిత, స్వప్న, సునిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'యువతకు బ్యాంకు రుణాలు అందించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్: స్వయం ఉపాధి కోసం యువతకు బ్యాంకు రుణాలు అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం తిప్పాపూర్‌లో బుధవారం ప్లైవుడ్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తూం మధు, సర్పంచ్ దుర్గం విజయ పర్శరాములు, చంద్రగిరి శ్రీనివాస్, కదిరే రాజు, నరాల దేవయ్య, బోజ్జ శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల గ్రామంలో మాజీ సర్పంచ్ హన్మాండ్లు తండ్రి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్సీ సంతోశ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేపూరి గంగాధర్, మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్, జింక వెంకటి, దేవరాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

రుద్రంగి: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెం కయ్య చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు స్వాతం త్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి ఏ సూర్యకిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చందుర్తిలో..

చందుర్తి: భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 140వ జయంతి కార్యక్రమం బుధవారం చందుర్తిలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొడిమ్యాల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కట్కూరి ముఖేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.


చందుర్తిలో వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈవో

'మీజిల్స్ టీకాపై అవగాహన కల్పించాలి'

వేములవాడ: మీజిల్స్ రుబెల్లా వాక్సిన్‌పై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ అరుణ అన్నారు. మీజిల్స్ రుబెల్లా టీకాపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల వారందరికీ టీకా వేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎ.సుమన్‌మోహన్‌రావు, వైద్యాధికారి డాక్టర్ మహేశ్‌రావు, వేములవాడ, చందుర్తి, బోయినపల్లి, విలాసాగర్, కొదురుపాక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

జాగృతి కన్వీనర్‌గా లక్ష్మణ్


లక్ష్మణ్‌కు నియామక పత్రం అందజేస్తున్న నాగేందర్ రావు

వేములవాడ: తెలంగాణ జాగృతి వేములవాడ నియోజకవర్గం కన్వీనర్‌గా కాదాసు లక్ష్మణ్‌ను నియమించారు. నియోజకవర్గంలో తెలంగాణ జాగృతి బలోపేతానికి కృషి చేస్తారన్న నమ్మకంతో లక్ష్మణ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రావు తెలిపారు.

రసాభాసగా నాంపెల్లి గ్రామసభ

వేములవాడ టౌన్: ఐఎస్ఎల్ లెక్కలు చూపించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని గ్రామస్థులు నిలదీయడంతో గ్రామసభ రసాభాసగా మారింది. వేములవాడ మండలం నాంపెల్లి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం నుంచి డబ్బులు గ్రామ పంచాయతీ ఖాతాలోకి వచ్చినప్పటికీ కార్యదర్శి, సర్పంచ్‌లు ఇవ్వడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. మురుగుదొడ్ల లెక్కలు చెప్పాలని సర్పంచ్‌ను వార్డు మెంబర్లు, గ్రామస్థులు నిలదీశారు. ఈ సందర్భంగా యువకులు గ్రామపంచాయతీ పరిధిలో వున్న ప్రభుత్వ భూములను గుర్తించి కంచె వేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీకి చెందిన భూములను కొందరు సాగు చేసుకుంటున్నారని మండిపడ్డారు. శివపార్వతుల కాలనీలో ఇతర ప్రాంతాల వారికి ఇండ్ల పట్టాలు అందించారని, వాటిని తొలగించి వెంటనే ఇండ్లు లేని స్థానికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి'

వేములవాడ టౌన్: గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని వేములవాడ సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. సర్పంచ్‌లుగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలపై చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయాలని అన్నారు. గ్రామాలు అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వంగల రాజమల్లయ్య, సర్పంచ్‌లు తుంగతుర్తి లక్ష్మణ్‌రావు, ముడికే చంద్రశేఖర్, గుడిసే విష్ణు, పిట్టల వెంకటేశ్‌కుమార్, బుర్ర మరళి, ఎండ్ర్యాల అశోక్, చిలువేరి మల్లేశం, నేదూరి శ్రీలత రాజు, దుర్మిట్ల నిఖిత వెంకట్ రెడ్డి, గడ్డం రాధ హన్మాండ్లు, దుర్గం విజయ పర్శరాములు, వెంగల వజ్రవ్వ వెంకటి, మ్యాకల లక్ష్మి శ్రీనివాస్, మ్యాకల రవి, ఎంపీటీసీ కన్వీనర్ గొస్కుల రవి తదితరులు ఉన్నారు.

హరితహారంపై అవగాహన

గంభీరావుపేట : మండలంలోని మంత్రి కేటీఆర్ దత్తత గ్రామమైన దేశాయిపేటలో బుధవారం హెల్పింగ్ వేల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హరితహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పలు అంశాలపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈ సంస్థ తరపున బహుమతులను అందజేశారు. సర్పంచ్ తోక మమత, ఎంపీడీవో సురెందర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీరా గణేష్, పున్నం చందర్, ఆనందకుమార్, శోభ, ప్రవీణ్, శ్రీలత, ప్రసాద్, శ్రీధర్, నాయకులు రామచంద్రం, ఎల్లం విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

● టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు ప్రారంభం


సభ్యత్వాలు ఇస్తున్న నాయకులు

ఇల్లంతకుంట : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ గుడిసె అయిలయ్యయాదవ్, జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్‌డైరెక్టర్ రమణారెడ్డిలు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం టీఆర్ఎస్వీ సభ్యత్వనమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి సంజీవ్, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, టీఆర్ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, టీఆర్ఎస్వీ అధ్యక్షుడు ఎంగ్ర చందన్, ఉపసర్పంచ్ కూనబోయిన బాలరాజు, నాయకులు చల్ల నారాయణ, చొప్పరి శ్రీధర్, రాజేశం, యాస తిరుపతి, మల్లెంకి శ్రీనివాస్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం పోస్టుకార్డు ఉద్యమం



పోస్టుకార్డు ఉద్యమం చేపట్టిన ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టుకార్డు ఉధ్యమం చేపట్టారు. ఎల్లారెడ్డిపేటలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై టీపీటీఎఫ్ పక్షనా ప్రభుత్వ పాఠశాలలో పోస్టుకార్డు ఉధ్యమం చేపట్టడం జరుగుతుందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే సెప్టెంబర్ నెలలో ఉధ్యామాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిటియఫ్ నాయకులు మల్లారపు పురుషోత్తం, శ్రీనివాస్‌రాజు, నారయణ, రాజేందర్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి, దేవయ్య, రాచర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

ఎల్లారెడ్డిపేట: మండలానికి చెందిన నిమ్మ బాల్‌చందర్‌రెడ్డి కూతురు అనూషరెడ్డి వివాహానికి రాష్ట్ర పురపాలక శాఖమంత్రి కేటీఆర్ హాజరయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పెళ్ళి జరుగగా నూతన వధువరులను మంత్రి కెటీఆర్ ఆశీర్వదించారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దేవరకోండ కృష్ణభాస్కర్, డీఆర్వో శ్యామ్‌ప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగా, ప్రజాప్రతినిధులు పాల్గోని నూతన జంటను ఆశీర్వదించారు.

టీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల మండల టీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య రెడ్డి నాయక్‌తో పాటు కుటుంబీకులను బుధవారం సాయంత్రం సిరిసిల్ల సెస్ ఛైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి పరామర్శించారు. సిరిసిల్ల మండలం పెద్దూర్ శివారులోని దూప్యా తండాకు చెందిన రెడ్డి నాయక్ తండ్రి కాలు నాయక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి పరామర్శించారు. అంతేకాకుండా రెడ్డినాయక్‌తో పాటు కుటుంబీకులను మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఒజ్జాల అగ్గిరాములు, టీఆర్ఎస్ యూత్ నాయకులు దడిగెల శ్రావణ్‌రావులు పరామర్శించారు.

ఇంటిపైకి దూసుకెళ్లిన లారీ

● కూలిన ప్రహరీ.. బాత్‌రూం

తంగళ్లపల్లి: ఇసుప పైపు లోడుతో వస్తున్న లారీ ఇంటిపైకి దూసుకెళ్లడంతో ప్రహరీతో పాటు బాతురూం కూలీన సంఘటన తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారు జామును సిద్దిపేట నుంచి సిరిసిల్ల వైపు వస్తున్న లారీ అదుపు తప్పి నేరెళ్ల గ్రామానికి చెందిన కలకుంట్ల రాజ్‌గోపాల్‌రావు, కనవేణి లక్ష్మి ఇండ్ల మీదికి దూసుకు వెళ్లడంతో ప్రహరీ, బాతురూంలు కూలిపోయాయి. డ్రైవరు నిర్లక్ష్యం.. నిద్ర కారణంగా ప్రమాదం సంభవించినట్లు బాధితులు తెలిపారు.

రాష్ట్రంలో క్రీడలకు గుర్తింపు తేవాలి

● ఎస్‌జీఎఫ్ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ జుపల్లి శ్రీలత శ్రీనాథ్‌రావు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ


కబడ్డీ అడుతున్న విద్యార్థులు

తంగళ్లపల్లి: క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే గుర్తింపు తేవాలని ఎంపీపీ జుపల్లి శ్రీలత శ్రీనాథ్‌రావు ఆశభావం వ్యక్తం చేశారు. బుధవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫేడరేషన్(ఎస్‌జీఎఫ్) క్రీడలను తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి గుర్తింపు వచ్చేలా శ్రమించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. చదువుతో పాటు క్రీడలను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అందులో భాగంగా స్కూల్ గేమ్స్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటీసీ పుర్మాణి మంజుల లింగారెడ్డి, ఎంపీటీసీ అంకరాపు అనిత రవీందర్, ఎంఈవో రాంచందర్‌రావు, పాఠశాల హెచ్‌ఎం మేరి స్వర్ణలత, పీఈటీలు సాన బాబు, పద్మశ్రీ, శీరీష, నిషార్‌లు పాల్గొన్నారు.

బాలికల జట్ల ఎంపిక...

రెండు రోజుల పాటు నిర్వహించే ఎస్‌జీఎఫ్ క్రీడలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కబడ్డీ, కోకో, వాలీబాల్, ఆథ్లెటిక్స్ లలో పోటీలు నిర్వహించారు. మొదటి రోజు బాలికలకు పోటీలు నిర్వహించగా అందులో మొత్తం 26 జట్లు పాల్గొన్నాయి. పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ జట్లకు ఎంపిక చేశారు. అలాగే ఆథ్లెటిక్స్‌లో సైతం మండల జిల్లా స్థాయికి విద్యార్థులను ఎంపిక చేసినట్లు కన్వీనర్ రాంచందర్‌రావు తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి..

● తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ రాజశేఖర్


దరఖాస్తు పత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: విశ్వబ్రాహ్మణుల ఉపాధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ వేములవాడ రాజశేఖర చారి పిలుపునిచ్చారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో మార్కేండయ దేవాలయంలో రుణాల దరఖాస్తుల ఫారాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విశ్వబ్రహ్మణుల ఉపాధి కోసం రూ.200కోట్లు మంజురు చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఒకే సంఘం ఉండాలనే ఉద్దేశంతో గుర్తింపునిస్తు ఆ సంఘం ద్వారానే అర్హులైన వారిని ఎంపిక చేసుకోవాలని సూచించిందని అందుకే ఒకే సంఘంగా ఉండి రుణాలు పోందలాని కోరారు. రుణాలు పొందడానికి గ్రామల్లోని సంఘం అర్హులైన వారిని గుర్తించాలని అన్నారు. దరఖస్తులు ఇచ్చి అర్హులకు ఎంపిక చేయాలని సూచించారు. రుణాలను సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ విశ్వనాథుల రమేషు, వేణుగోపాలచారి, దర్మేంద్రచారి, కిషన్, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

● పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల రూరల్ : ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పార్టీలకు అతీతంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇసుక లారీ ఓనర్ సమద్‌కు కాంగ్రెస్ పార్టీతో ఏలాంటి సంబంధాలు లేవని ప్రమాదానికి కారణమైన లారీ ఓనర్‌తో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేయాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలో బుధవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రావాణా చేసే లారీల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో రోడ్లు చెడిపోవడంతో పాటు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వంతో పాటు జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, పార్టీలకు అతీతంగా ఇసుక రవాణాను నిరోదించేకు చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదానికి కారణమైన వాహనాలు ఏ పార్టీకి చెందిన నాయకులకు చెందిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ముస్తాబాద్ మండలం పోత్గల్‌లో ఇసుక లారీ ఢీకోని గన్నెవానిపల్లెకు చెందిన గన్నె శంకరయ్య అనే రైతు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడని దీనిపై అధికార పార్టీ నేతలు రాదాంధతం చేస్తున్నారని అన్నారు. వాహన యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని అన్నారు.ఫోటో ఫైల్‌నెంబర్

కేసీఆర్ కిట్ అందజేత


కిట్‌ను అందజేస్తున్న వైద్యాధికారిణి

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవం అయిన దాచారం గ్రామానికి చెందిన కట్కూరి రజితకు వైద్యాధికారిణి లత కేసీఆర్ కిట్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో అన్నిరకాలైన వసతులు కల్పించడం జరిగిందని, గర్భిణీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెచ్ఈఓ భరత్, స్టాఫ్‌నర్స్ రాజశ్రీ, ఆశాకార్యకర్త అరుణలతో పాటు సిబ్బంది పాల్గొనారు.

డిగ్రీ ఫలితాలలో.. వికాస్, శ్రీ శివాని విద్యార్థుల ప్రతిభ


కే కావ్య


కే దివ్య

సిరిసిల్ల టౌన్ : శాతవాహన యూనివర్సిటీ రెండవ సెమిస్టరీ ఫలితాలు బుధవారం వెలువడగా సిరిసిల్ల పట్టణానికి చెందిన వికాస్, శ్రీ శివాని డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి అత్యధిక జీపీఏలను సాధించి అబ్బురపరిచారు. వికాస్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బీఎస్‌సీ (ఎంఎస్‌టీసీఎస్)లో కూతురి కావ్య, బీఎస్‌సీ (ఎంపీసీఎస్)లో క్యాతం దివ్యలు 10/10 జీపీఏలను సాధించారు. బీఎస్‌సీ విభాగంలో కే సంజన 9.84, ఎం సంప్రీతి 9.84, ఎం భగత్ 9.68, దొంతుల పావని 9.52, బిట్ల రోజా 9.52, కే సురేష్ 9.68, బీకాంలో కొక్కుల నవీన్ 9.50, ఈ మనీషా 9.33 జీపీఏలను ఆధించారు. అదేవిధంగా శ్రీ శివాని డిగ్రీ కళాశాల విద్యార్థులు బీఎస్‌సీ (ఎంపీసీఎస్)లో తాళ్లపల్లి మౌనిక 9.84, వంగపల్లి దినేష్ 9.68, తాళ్లపల్లి పూజ 9.68, భూర్ల రవళి 9.64, బీకాం విభాగంలో సిరిమల్ల అనూష 9.53తో అత్యధిక జీపీఏలు సాధించి అబ్బురపరిచారు. అత్యధిక జీపీఏలను సాధించిన విద్యార్థులను వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్, శ్రీ శివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్‌రెడ్డిలు, అధ్యాపకులు అభినందించారు.

కట్టలు తెగిన కన్నీళ్లు..



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : ఒకవైపు మానని గాయాలతో నిల్చోలేని పరిస్థితి.. మరోవైపు కుటుంబ సభ్యులు, ఆప్తులను చూసి ఏడుపును ఆపుకోలేక బోరుమన్నారు. చేయని తప్పుకు మాకు ఈ శిక్ష విధించడం ఎంత వరకు సమంజసమని బాధితుల ప్రశ్నిస్తున్నారు. మేము ప్రాణాలతో ఉంటామని అనుకోలేదని ఒకరు.. తనపై ఐదు లాఠీలు విరిగే వరకు కసిగా కొట్టారని ఇంకొకరు.. కులం పేరుతో దూషిస్తూ పోలీసులు కొట్టిన దెబ్బలను చూపిస్తూ మరొకరు.. కరెంట్‌షాక్, లాఠీ దెబ్బలు, రోకలిబండలు రకరకాల చిత్రహింసలకు గురిచేస్తూ మత్తు ఇంజక్షన్లు ఇస్తూ మళ్లీమళ్లీ కొడుతూ నాలుగు రోజులు నరకం చూపారని మరొకరు తమ బాధతలను తెలిపారు. నేరెళ్ల ఘటనలో నిందితులుగా ఉన్న ఎనిమిది మందికి కరీంనగర్ కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.. వారు బుధవారం రాత్రి కరీంనగర్ జైలు నుంచి విడుదలయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 2న నేరెళ్ల వద్ద లారీల దహనం కేసులో 4వ తేదీ అర్ధరాత్రి సిరిసిల్ల పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని ఒక కళాశాలలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు సిరిసిల్ల సీసీఎస్ ఎస్‌ఐ, 18 మంది డిస్ట్రిక్ట్ గార్డ్స్, ఎస్పీ స్వయంగా వచ్చి విపరీతంగా కొట్టారన్నారు. 8వ తేదీన కరీంనగర్ జైలుకు తీసుకురాగా జైలు సూపరింటెండెంట్ తమ గాయాలను చూసి వెనక్కి పంపించగా సిరిసిల్లకు తరలించి ఆసుపత్రి నుంచి రిపోర్టు తీసుకు వచ్చి 9వ తేదీన జైలులో రిమాండ్ చేశారని తెలిపారు. 12వ తేదీన తమ ఆరోగ్య పరిస్థితి గమనించిన జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారన్నారు. కోర్టులో పోలీసులు కొట్టిన దెబ్బల గురించి చెప్పవద్దని, ఒకవేళ చెబితే కుటుంబ సభ్యుల్లో మహిళలపై వ్యభిచారం కేసులు, పురుషులపై గంజాయి, రౌడీషీట్ కేసులు నమోదు చేసి ఎన్‌కౌంటర్లు చేస్తామని పోలీసులు బెదిరించినట్లు బాధితులు రోదిస్తూ తెలిపారు.

● నేరెళ్లకు చెందిన కోల హరీష్ మాట్లాడుతూ తానని నేరెళ్ల వద్ద రోడ్డు ప్రమాదంలో భూమయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని చూడటానికి వెళ్లానని, అక్కడ జరిగిన లారీల దహనం ఘటనతో తనకెలాంటి సంబంధం లేదని తెలిపాడు. 4న అర్ధరాత్రి నాలుగు జీపులు, ఒక బస్సులో పోలీసులు నేరెళ్ల గ్రామానికి వచ్చి తనను బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని వెళ్లారని తెలిపాడు. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికించారన్నాడు. 4న అర్ధరాత్రి నుంచి 7వ తేదీ వరకు కులం పేరుతో దూషిస్తూ ఎస్‌ఐ రవీందర్, కానిస్టేబుళ్లు నాలుగు లాఠీలు విరిగే వరకు కొట్టారని తెలిపారు.

● నేరెళ్లకు చెందిన పసుల ఈశ్వర్ మాట్లాడుతూ పోలీసులు తనను రహస్య ప్రాంతానికి తీసుకుపోయి చితకబాదారని, 5వ తేదీన సిరిసిల్ల ఎస్పీ తనపై లాఠీతో తీవ్రంగా కొట్టాడని తెలిపాడు. కొట్టిన విషయాన్ని కోర్టులో చెబితే వ్యభిచారం, గంజాయి కేసులు నమోదు చేసి ఎన్‌కౌంటర్ చేస్తానని ఎస్పీ బెదిరించడంతో కోర్టులో భయంతో చెప్పలేదని అన్నాడు. తమకు పోలీసులతో ప్రాణగండం ఉందని, రక్షణ కల్పించాలని వేడుకున్నాడు. తనకు కరెంట్ షాక్ కూడా ఇవ్వడంతో తట్టుకోలేక పోయానని, ప్రాణాలతో బయట పడతానని అనుకోలేదని అన్నాడు.

● గంధం గోపాల్ మాట్లాడుతూ 15 రోజుల కిందటనే లారీ ప్రమాదంలో తన సోదరుడు గంధం మల్లేశం మృతిచెందాడని రోదిస్తూ తెలిపాడు. లారీల దగ్ధంలో తనకు ఎలాంటి సంబంధం లేదని అయినా కూడా తనను పోలీసులు అదుపులోకి తీసుకొని మత్తు ఇంజక్షన్లు ఇస్తూ నాలుగు రోజులపాటు తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశారని, విషయాన్ని బయటకు చెబితే ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించారని తెలిపా డు.

● నేరెళ్ల మాజీ సర్పంచ్ బానయ్య మాట్లాడుతూ ఇసుక మాఫియా ఆగడాలతో లారీ ప్రమాదాల్లో చాలా మంది మరణించారని అయినా కూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జూలై 2వ తేదీన ఎరుకల భూమయ్య మృతిచెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు, సిరిసిల్ల సీఐలకు ఫోన్ ద్వారా తెలియజేశానని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులతోపాటు మూడు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకొని లారీలను దహనం చేశారని, తనకు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని తెలిపాడు. 4న అర్ధరాత్రి ఇంటికి వచ్చిన పోలీసులు తనను అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతానికి తరలించి 8 మంది బట్టలు విప్పించి లాఠీలు, రోకలిబండలు, కరెంట్ షాక్‌లతో చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. 5న ఎస్పీ తమ వద్దకు వచ్చి బానయ్య ఎవరని పిలిచి కులం పేరుతో దూషించి లాఠీలతో చితకబాదారన్నాడు.

ఈ సందర్భంగా బాధితులందరు మాట్లాడుతూ కూలి చేసుకునే మా కుటుంబాలు నెలరోజులపాటు ఊరు కాని ఊరు వేములవాడలో ఎలా బతకాలన్నారు. జైలు నుంచి నేరెళ్ల ఘటన బాధితులు విడుదలవుతున్న విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పొన్నం ప్రభాకర్, తదితరులు జైలు వద్దకు చేరుకొని బాధితులను ఓదార్చారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న బాధితుల గాయాలు 28 రోజుల తర్వాత మానకుండా అలాగే ఉండడంతో బాధితులు నడవడానికి ఇబ్బంది పడు తున్నారు. నెల రోజులపాటు వేములవాడ విడిచి బయ టకు వెళ్లరాదని కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో రాజన్న సిరిసిల్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ వేములవాడలో నెల రోజులపాటు వసతి, భోజనం ఏర్పాటు చేశారు. జైలు నుంచి విడుదలైన బాధితులను వేములవాడ వరకు బస్సును ఏర్పాటు చేశారు. సందర్భంగా బండి సంజ య్ మాట్లాడుతూ బాధితులను పోలీసులు కొట్టలేదని చెబుతున్న అధికారులు 15 రోజులపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు చికిత్స నిమిత్తం ఉంచారని ఆయన ప్రశ్నించారు. ఘటనకు బాధ్యులైన ఎస్పీ, ఎస్‌ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు. రాజకీయ పార్టీలు బాధితులకు న్యాయం అందించడానికి పోటీ పడుతున్నాయని అంతేకాని మైలేజ్ కోసం కాదన్నారు.

● ప్రభుత్వం ఎస్పీని వెనకేసుకొస్తుంది...

బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి


నేరెళ్ల ఘటనలో అమాయకులను చిత్రహింసలు పెట్టిన ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలి. ఎస్సీ కమిషన్, హైకోర్టు నుంచి ఎస్పీని, పోలీసులను ప్రభుత్వం కాపాడలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అమాయకులపై కేసులు ఎత్తివేసి ఎస్పీతోపాటు బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలి. న్యాయం జరిగే వరకు బాధితులకు అన్నిరకాలుగా అండగా ఉంటాం.

● భారీగా చేరుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..

నేరెళ్ల ఘటన బాధ్యులు 8 మంది విడుదల అవుతున్నారని తెలుసుకున్న బీజేపీ, కాంగ్రెస్, సీపీఎంలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా జైలు వద్దకు చేరుకున్నారు. ముఖ్య నాయకులను మాత్రమే జైలు ఆవరణలోకి అనుమతించగా జైలు పెట్రోల్ బంక్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అందరిని అక్కడే నిలువరించారు. సాయంత్రం 5 గంటల నుంచి మీడియా, రాజకీయ పార్టీల నాయకులు, జైలు వద్దనే వేచి ఉండగా రాత్రి 8:10 గంటలకు బాధితులను విడుదల చేశారు. బాధితులకు ముగ్గురు న్యాయవాదులు వేర్వేరుగా పూచీకత్తులు సమర్పించటం, బెయిల్ ఉత్తర్వులు పొందటంతో జైలుకు అందరి బెయిల్ ఒకేసారి రాలేదు.

వైద్య చికిత్సలు అందించాలి...

- కోల దేవయ్య, నేరెళ్ల బాధితుడు హరీష్ తండ్రి



నేరెళ్ల ఘటనలో పోలీసులు నా కొడుకును అన్యాయంగా ఇరికించారు. ఇప్పటికి గాయాలతో బాధపడుతున్నాడు. బెయిల్ వచ్చినా కూడా లాభం లేకుండా పోయింది. కూలీనాలి చేసుకునే వాళ్లం నెలరోజులపాటు వేములవాడలో ఎలా బతుకుతాం.

● కేసులు ఎత్తివేసి న్యాయం చేయాలి

పసుల రాజయ్య, నేరెళ్ల బాధితుడు ఈశ్వర్ తండ్రి



కూలీ బతుకులు మావి ఊరువిడిచి వేములవాడలో నెల రోజులు ఉండాలంటే ఎలా సాధ్యమవుతుంది. ఇది ధర్మం కాదు. పోలీసుల కేసు నుంచి విముక్తి కలిగించాలి. కేసులు ఎత్తివేసి న్యాయం చేయాలి.

● తండ్రి కోసం పిల్లలు ఏడుస్తున్నారు..

కవిత, (బాధితుడు మహేష్ భార్య), రాంచంద్రాపూర్



నాన్న ఎక్కడున్నాడని పిల్లలు అడిగితే 28 రోజు ల నుంచి తాను వస్తాడంటూ నిత్యం బుజ్జగిస్తున్నాను. నెల రోజుల పాటు వేములవాడలో ఉండాలంటే మా బతుకులు ఏమైపోతాయి. కూలీనాలీ చేసుకుని బ తికే మా పై తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు స మంజసం. మాకు న్యాయం జరిపించాలి.

● కష్టం చేస్తేనే బతుకుతాం...

గందం లావణ్య (గంధం గోపాల్ భార్య), నేరెళ్ల



నిత్యం కూలీకి వెళితేనే పూటగడిచేది. భర్త జైలుకు వెళితే భార్యపిల్లలం ఏమి కావాలి. ఇప్పుడు నెల రోజుల వరకు ఇంటికి రాకుండా షరతులు పెట్టడం బాధాకరం. గోపాల్ శ్వాసతీసుకోవటానికి కష్టం అవుతున్నది. వైద్యం సేవలు అందించి ఆదుకోవాలి.

● మెరరుగైన వైద్యం అందించాలి

చెప్యాల మాధవి(బాలరాజు భార్య), నేరెళ్ల

కనీసం నడవలేని స్థితిలో ఉన్న తన భర్తకు ప్రభుత్వం వైద్యం చేయించాలి.



పేదలపై పోలీసులు ఇంతదారుణంగా ప్రవర్తించటం క్షమించరానిది. అర్ధరాత్రి పోలీసులు ఇంటికి వచ్చి వాహనంలో తీసుకుపోయారు. నాలుగు రోజుల పాటు అడ్రస్ తెలియకుండాచిత్రహింసలకు గురి చేశారు.

బాలుడి ప్రాణం తీసిన టీవీ రియాల్టీ షో..!

కిరోసిన్ ఊదుతూ.. ప్రమాదానికి గురై, చికిత్స పొందుతూ మృతి

మంథని: వినోదాన్ని పంచాల్సిన టీవీల్లో కార్యక్రమాలు ప్రాణాలు తీస్తున్నాయి. అవగాహన లేకుండా ప్రమాదకరమైన రియాల్టీ షో అనుకరిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక హనుమాన్‌నగర్‌లో రియాల్టీ షో ప్రయోగం వికటించి దాసరి విశ్వనాథ్(12) అనే బాలుడు మృతి చెందాడు. గత 31న దాసరి భూదేవి-లచ్చయ్యల ఇంట్లో ఎవరూ లేరు. అదే సమయంలో ఓటీవీలో వస్తున్న రియాల్టీ షో చూసిన వారి మనుమడు కాశీవిశ్వనాథ్ నోట్లో కిరోసిన్ పోసుకొని ఊదే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో అగ్గి పుల్ల గీకడంతో ప్రమాదవశాత్తు కిరోసిన్‌కు అంటుకుంది. దీంతో విశ్వనాథ్ శరీరానికి మంటలు అంటుకోవడంతో తట్టుకోలేక ఆరుపులు పెట్టాడు. ఇది గమనించిన చుట్టుపక్కల వారు ఇంట్లోకి వచ్చారు. కాలుతున్న బాలుడిని ఆసుపత్రికి తరలించారు. 70 శాతం వరకు కాలిన శారీరంతో పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల పాటు చికిత్స పొందిన విశ్వనాథ్ బుధవారం మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. విశ్వనాథ్ ప్రమాదానికి గురైన తీరుపై కుటుంబ సభ్యులు స్పందించడం లేదు. తమకు బాలుడి మృతిపై ఎలాంటి పిటిషన్ ఇవ్వలేదని, మృతి చెందినట్లు మాత్రమే ఆసుపత్రి నుంచి సమాచారం వచ్చిందని, సంఘటను సబంధించిన పూర్తి వివరాలు స్పష్టంగా తెలియరాలేదని ఎస్‌ఐ ఉపేందర్‌రావు తెలిపారు.



విశ్వనాథ్(ఫైల్ ఫోటో)

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

దంపతులకు తీవ్ర గాయాలు.. భర్త మృతి



తీవ్ర గాయాలపాలైన రమేశ్.. గాయాలపాలైన ఎల్లమ్మ

బోయినపల్లి : పొట్టకూటి కోసం పల్లె గ్రామాలను తిరుగుతూ తల వెంట్రుకలు సేకరించే వ్యాపారం చేసి తిరిగి ఇంటికి వెళ్తున్న దంపతులను విధి వెంటాడింది. మద్యం తాగిన డ్రైవర్ లారీని అజాగ్రత్తగా నడిపి ఆ దంపతులు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులిద్దరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భర్త మృతి చెందాడు. కరీంనగర్ పట్టణంలోని కిసాన్‌నగర్‌కు చెందిన పస్త రమేశ్ (35) అతని భార్య ఎల్లమ్మలు పల్లెగ్రామాల్లో ఇంటింటి కి తిరుగుతూ తల వెంట్రుకల వ్యాపారం చేస్తారు. బుధవారం బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వారి చిరువ్యాపారా న్ని ముగించుకుని తిరిగి వెళ్తున్నారు. వెంకట్రావుపల్లి వద్ద కరీంనగర్ నుంచి వస్తున్న లారీ వీరిద్దరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. దీంతో దంపతులిద్దరు కిందపడిపోగా రమేశ్ రెండు కాళ్లపై లారీ టైర్లు వెళ్లడంతో కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. ఎల్లమ్మకు కూడా తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. రమేశ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. డ్రైవర్ మహ్మద్ సికిందర్‌ను స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక లారీ ఢీకొని రైతు మృతి

ముస్తాబాద్ : వ్యవసాయ సామగ్రి కోసం ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా పోత్గల్ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం ఇసుక లారీ ఢీకొనడంతో గన్నె శంకరయ్య (60) అనే రైతు మృతి చెందాడు. గన్నెవానిపల్లె గ్రామానికి చెందిన శంకరయ్య వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని వస్తుండగా పోత్గల్ శివారులో ఇసుక లారీ ఢీ కొనడంతో రోడ్డు పక్కన ఉన్న కందకంలో పడిపోయాడు. శంకరయ్యకు తీవ్ర గాయాలు, కొడుకు సతీష్‌కు స్వల్పగాయాలయ్యాయి. శంకరయ్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా సాయంత్రం మృతి చెందాడు.

శ్రీరాంసాగర్‌కు మహర్దశ

● ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు ● కాలువల ఆధునీకరణ, ఎత్తిపోతల కోసం రూ.1090 కోట్లు
● షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌస్‌ల నిర్మాణం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు మహర్దశ సంతరించుకోనుంది. ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు నింపేందుకు ప్రభుత్వం సంకల్పించింది. కాలువల ఆధునికీకరణతోపాటు ఎత్తిపోతల కింద నీటిని మళ్లించేందుకు ప్రభుత్వం రూ.1090 కోట్ల నిధులను కేటాయించింది. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఈ నెల 10న పోచంపాడ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 4.50 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరందించాలనే లక్ష్యంతో షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌజ్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఏడాది పాటు కాకతీయ కాలువలు నీటితో కలకలలాడనున్నాయి. శ్రీరాంసాగర్‌లోకి వచ్చే మిగులు జలాలను దిగువనున్న మెట్ట ప్రాంతాలకు తరలించే ఉద్దేశ్యంతో నిర్మించిన వరద కాలువ ఇకపై శ్రీరాంసాగర్‌ను నింపే కాలువగా మారనుంది. ఎగువ నుంచి వరద నీరు రాని సందర్భంలో ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ నుంచి వరద కాలువ ద్వారా శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోయాలని ప్రభుత్వం పథకం రూపొందించింది. కాళేశ్వరం నుంచి సుందిళ్లకు, తదుపరి అన్నారం, ఎల్లంపెల్లి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోస్తారు. తర్వాత ఎల్లంపెల్లి నుంచి మధ్య మానేరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రామడుగు మండలం షానగర్ వద్ద 102 కి.మీ. వద్ద గల వరద కాలువలో నీటిని పోస్తారు. ఇక్కడ గేట్లతో కూడిన అడ్డుకట్ట ఏర్పాటు చేసి 30 మీటర్ల నీటిని వరద కాలువలో నిల్వ చేస్తారు. దిగువన గల మధ్య మానేరులోకి గ్రావిటీ కాలువ ద్వారా నీటిని తరలిస్తారు. అవసరమున్నప్పుడు గేట్లను మూసివేసి వరద కాలువలో నిలిచి ఉండే నీటిని ఎగువకు మళ్లీ వరద కాలువలోకే ఎత్తిపోస్తారు. ఇందుకుగాను మేడిపల్లి మండలం కొండాపూర్ వద్ద, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్ రావుపేట వద్ద



ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేటలో వరద కాలువ

మరో రెండు గేట్లతో కూడిన అడ్డుకట్టలను నిర్మిస్తారు. షానగర్ వద్ద నుంచి మేడిపల్లి మండలం కొండాపూర్ వరకు ఒకసారి, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేట వరకు మరోమారు వరద కాలువలోనే ఎత్తిపోసిన తర్వాత మూడోసారి శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోస్తారు. ప్రతి రోజు ఒక టీఎంసీ చొప్పున 60 రోజుల పాటు 60 టీఎంసీలను ఎస్సారెస్పీలోకి ఎత్తిపోసేలా ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఈ మేరకు జీవోఆర్‌టీ నెం.443 ద్వారా ఏప్రిల్ 20, 2017న మంజూరు వచ్చింది. ఇందుకు వరద కాలువ లైనింగ్, కట్టల బలోపేతం తదితరాలకు రూ.1,067 కోట్లను మంజూరు ఇచ్చిన ప్రభుత్వం టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేసింది.

● వరద కాలువ ద్వారా ఎస్సారెస్పీలోకి నీరు..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో మిగులు నీటిని గోదావరిలోకి వదలకుండా వరద కాలువకు మళ్లించి భూగర్భ జలాలను పెంచాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిన వరద కాలువ ద్వారా ఇప్పుడు నీటిని ఎస్సారెస్పీలోకి మళ్లించే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2005లో నిర్మాణం ప్రారంభమైన ఇందిరమ్మ వరద కాలువ 22 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉంది. వరద కాలువ ప్రాథమిక అంచనా స్వయం రూ.4,280 కోట్లు ఉండగా, గత ఏడాది వరకు రూ.4,640 కోట్లను వెచ్చించారు. ప్రస్తుతం రూ.1,067 కోట్లతో వరద కాలువను రివర్స్ పంపింగ్‌కు అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. 3 పంపుహౌజ్‌ల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని సేకరించి, 15 పంపులతో నీటిని ఎత్తిపోస్తారు. ఇప్పటివరకు భూ సేకరణ పూర్తి కాలేదు. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో పంపుహౌజ్ నిర్మాణ పనులు చేపట్టనుండగా, ఇప్పటివరకు అక్కడ ఎలాంటి ఏర్పాట్లు లేవు. ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేటలో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ కూడా 15 ఎకరాల భూమిలో పంపుహౌజ్ నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా, రైతులకు ఇప్పటివరకు పరిహారం అందించలేదు. ఈ నెల 10న సీఎం కేసీఆర్ పోచంపాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌజ్ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే వరద కాలువ పక్కన భూమిని చదును చేయడంతో పాటు పెద్ద ఎత్తున వాహనాలు కూడా చేరుకున్నాయి. భూమి చదును చేస్తున్న సమయంలోనే భూములు కోల్పోయిన రైతులు పరిహారం ఇవ్వకుండా ఎలా చేస్తారంటూ పనులు అడ్డుకున్నారు.

డిగ్రీ సెకండ్ సెమ్ ఫలితాలు విడుదల

శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో మేలో నిర్వహించిన డిగ్రీ సెకండ్ సెమ్ సీబీసీఎస్ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ టి భరత్ బుధవారం విడుదల చేశారు. బీఏ బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఏ(ఎల్) ఫలితాల్లో 28 శాతం ఉత్తీర్ణత సాధించారని, 2,156 మంది డిటేన్డ్ (అనర్హత) పొందినట్లు ఆయన వివరించారు. బీఏలో 21, బీకాం24.62, బీఎస్సీ33.30, బీబీఏ47.12, బీఏ(ఎల్)ల13.79 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫలితాల వివరాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

4న ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలను ఈనెల4న నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాల, బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సంయుక్త కార్యదర్శి కడారి రవి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను 12,13 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతోపాటు ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోతో 9 గంటలకు హాజరు కావాలని వారు కోరారు.

డిజిటల్ విధానంతో దోచుకుంటున్న డిస్ట్రిబ్యూటర్లు

● తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రామకృష్ణగౌడ్

జగిత్యాల టౌన్: రాష్ట్రంలోని సినిమా థియేటర్లలో డిస్ట్రిబ్యూటర్లు డిజిటల్ పేరుతో దోచుకుంటున్నారని తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ శుభకార్యానికి రామకృష్ణ గౌడ్ హాజరై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో 2,200 సినిమా థియేటర్లు ఉన్నాయన్నారు. డిజిటల్ పేరుతో ఒక్కో థియేటర్‌లో వారానికి రూ.11 వేల చొప్పున డిస్ట్రిబ్యూటర్లు వసూలు చేయడం బాధాకరమన్నారు. నిజానికి సినిమాను డిజిటల్‌లో చూపించేందుకు కేవలం రూ.2500 మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. చిన్న నిర్మాతలకు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండగా ఉంటూ సినిమాల రిలీజ్ కోసం పాటుపడేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. సురేష్ బాబు, అల్లు అరవింద్, రమేష్ ప్రసాద్‌లాంటి నిర్మాతల చేతుల్లోనే తెలుగు రాష్ట్రాల సినిమా థియేటర్లు ఉన్నాయని, ఇండస్ట్రీలో వారిదే పైచేయిగా మారిందని చెప్పారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణకు చెందిన నిర్మాతలు పోటీ చేసి ఈసీ మెంబర్లుగా గెలుపొందామని వివరించారు. రాబోయే రోజుల్లో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో తెలంగాణదే ఆధిపత్యం జరిగేలా ఇప్పటి



ప్రతాని రామకృష్ణ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సినిమాపై ప్రస్తుతం జీఎస్టీ ప్రభావం పడిందని, దీంతో చిన్న సినిమాలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. థియేటర్లలో అధిక ధరలకు తిను బండారాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులు అధికమయ్యాయని, వాటిని నిరోధించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం రెండోసారి తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్‌గా ఎన్నికయిన రామకృష్ణ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గుడాల రాజేష్ గౌడ్, కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజు, టీడీపీ నాయకుడు గాజుల నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు వాడొద్దు..

● ఒకప్పుడు కరెంట్ కోసం కాళ్లు పట్టుకున్నాం... ఇప్పుడు ఇస్తే వద్దంటున్నారు ● రైతుల మనోభావాలకు అనుగుణంగా కరెంట్ సరఫరా
● ఎగువ మానేరు జలకళతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలం ● పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.తారకరామారావు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : "ఒకప్పుడు కరెంట్ ఇవ్వండి దేవుడా అంటే ఇచ్చేటోళ్లు లేరు. కాళ్లు పట్టుకున్నా పట్టించుకోని పరిస్థితి. ఇప్పుడు 24 గంటలు కరెంట్ ఇస్తామంటే రైతులు వద్దంటున్న పరిస్థితి ఉంది.., 24 గంటలు కరెంట్ ఇచ్చే సత్తా తెలంగాణ సంతరించుకుందని.. ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చామో గమనించాలని.. రైతులు అటోమేటిక్ స్టాటర్లను వాడవద్దని, ఇప్పుడు అ అవసరం లేదని" పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. విత్తనబంతుల ప్రక్రియను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి హరితహారం నినాదాలను చేయించారు. కంచర్ల గ్రామంలో మిషన్ కాకతీయ మూడోవిడతలో వెంకట్రాయని చెరువు మరమ్మతు పనులను ప్రారంభించారు. వీర్నపల్లి మండలం కేంద్రంలో గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నా దృష్ట్యా ఆటోమేటిక్ స్టాటర్లను వాడవద్దని, ఇప్పుడు అ అవసరం లేదని సూచించారు.. "24 గంటల కరెంట్ వద్దు.. బోర్లు ఎండిపోతాయి. కొద్దిరోజులు ఆగండి" అంటూ వీర్నపల్లి గ్రామం నుంచే యువకులు మెసేజ్‌లు పెట్టారని అన్నారు.

ముఖ్యమంత్రిపై నమ్మకం ఉందని.. గోదావరి నీళ్లు తప్పకుండా మళ్లించి మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలం చేస్తారని ప్రజలే చెపుతున్నారని అన్నారు. 24 గంటల కరెంట్ వల్ల బోర్లు ఎండిపోయే పరిస్థితి ఉందని.. రైతుల ప్రయోజనాలు ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చే సత్తాను తెలంగాణ మూడేళ్లలోనే సాధించుకున్న ఘనతగా భావించాలని అన్నారు. రైతుల మనోభావాలకు వారి అవసరాల మేరకు కరెంట్ సరఫరా చేయాలని అన్నారు. ఎవరైనా చనిపోతే ఒకప్పుడు కరెంట్ కోసం రెండు గంటలైనా కరెంటు ఇవ్వమని కాళ్లవేళ్లా పడ్డా రోజులు యాదికున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియక, సక్రమంగా లేనినాడు అటోమోటిక్ స్టాటర్లను పెట్టుకున్నామని.. ఇప్పుడు ఆ అవసరం లేదన్నారు. భూమికి 25 లక్షల ఇంజక్షన్లు వేసి నీళ్లు గుంజితే నీళ్లు ఉంటాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 25 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయని 24 గంటలు కరెంట్ నడిస్తే భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణలో భవిష్యత్తులో ఎప్పుడు కరెంట్ పోకుండా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకున్నాడని, రైతుల నిర్ణయాల మేరకు కరెంట్ సరఫరా చేయాలని సూచించారు.



పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి



హరితహారంపై నినాదాలు చేయిస్తున్న మంత్రి కేటీఆర్

భవిష్యత్తు తరాల కోసం హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సీడ్ బాల్స్ ద్వారా కూడా అటవీ ప్రాంతాల్లో చెట్టు పెంచే పక్రియను చేపట్టామని అన్నారు. వచ్చేజూన్ నాటికి జిల్లాలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందిస్తామని ఇంటింటికి నల్లా నీరు ఇస్తామని అన్నారు.

వీర్నపల్లి అభివృద్ధికి రూ.15.55 కోట్ల నిధులు

వీర్నపల్లి గ్రామం ఒకప్పుడు వెనకబడిపోయింది. ప్రజాప్రతినిదులు రావాలంటేనే భయపడ్డారు. ఇప్పు డు ప్రజాప్రతినిధులు వస్తున్నారని... శరవేగంగా అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇప్పటవరకు వీర్నపల్లిలో రూ.15కోట్ల 55 లక్ష లు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని, లెక్కలన్నీ ప్రజలు ముందు ఉంచుతున్నామని అన్నారు. వీర్నపల్లి విప్లవకారులుండే ప్రాంతమని అన్నారు. గిరిజన తండాలకు రోడ్లు వేసుకున్నామని తండాలను కలుపుతూ రింగ రోడ్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఉన్నప్పుడు ఉపకేంద్రంగా వీర్నపల్లిని అభివృద్ధి చేయాలని అనుకున్నామని కానీ వీర్నపల్లి మండలం గానే మారిందని అన్నారు. వీర్నపల్లి గ్రామానికి అనుబంధంగా ఉన్న రాశిగుట్ట తండా, బావుసింగ్ తండా, గోన్యా నాయక్ తండా, బానోతు తండాలను కలుపుకుంటా లకావత్ తండా వరకు 6.50 కిలోమీ టర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ 3.38 కోట్లు మంజూరు చేశామని అన్నారు. వీర్నపల్లి జడ్పీ రోడ్డు నుంచి బాబాయ్ చెరువు తండా వరకు బీటీ రోడ్డుకు రూ.1.30 కోట్లు, నరహరి తండా వరకు బీటీరోడ్డుకు రూ.75 లక్షలు, వీర్నపల్లి నుంచి మద్దిమల్ల వరకు రోడ్డు పునర్‌నిర్మాణానికి రూ.50 లక్షలు, గుగులోత్ తండా వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.కోటిని మంజూరు చేశామని తెలిపారు. వీర్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే మురికి కాలువలు, సీసీ రోడ్లకు రూ 2.15 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మండల కేంద్రంగా మారిన తరువాత గ్రామ పంచాయతీ భవనంలోకి పోలీస్ స్టేషన్ మారడం వల్ల నూతన గ్రామ పంచాయితీ భవనా నిర్మాణానికి రూ.13 లక్షలు మంజూరు చేశామని ఆ నిధులను 25 లక్షలకు పెంచుతున్నామన్నారు. ఆధునిక సౌకర్యాలతో మోడల్‌గా పంచాయితీ భవన నిర్మాణం చేపడుతామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం భవనానికి రూ.8 లక్షలు, ఎస్టీ, యువజన, యాదవ సంఘాల భవనాలకు రూ 14 లక్షలు మంజూరు చేశామని అన్నారు. పీర్ల మసీద్ అభివృద్ధికి రూ 10 లక్షలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు కంపౌండ్ వాల్‌ల నిర్మాణానికి రూ.50.1 లక్షలు మంజూరు చేశామని అన్నారు. వీర్నపల్లి గ్రామంలోనే 326 మంది రైతులకు కోటి ఆరు లక్షల రుణమాఫీ చేశామన్నారు. ఎంపీ నిధులు రూ.5 లక్షలతో పాల సేకరణ కేంద్రం భవన నిర్మాణం చేపడుతున్నామన్నారు. వీర్నపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేస్తూ రూ.1.56 కోట్లు మంజూరు చేశామని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా వీర్నపల్లిలో 160 కె.ఎల్ సామర్థ్యం, 120 కేఎల్ సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, 4.91 కిలోమీటర్ల పైపులైన్ నిర్మించడానికి రూ 1.50 కోట్లు మంజూరు చేశామన్నారు. వీర్నపల్లిలో ఆసరా పింఛన్లు, ఆహార భద్రత కార్డులు, దీపం పథకం కల్యాణ లక్ష్మీకి సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను వివరించారు. హరితహారంలో భాగంగా వీర్నపల్లి మండలంలో 50 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని పెట్టుకున్నామని.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కలెక్టర్ కృష్ణభాస్కర్, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాం డురంగ, జడ్పీటీసీ తోట ఆగయ్య, వీర్నపల్లి సర్పంచ్ సంజీ వలక్ష్మీ, ఎంపీటీసీ, బోడ లక్ష్మీ, తహసీల్దార్ రవీంద్రచారి, సెస్ మాజీ చైర్మన్ చిక్కాల రామరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎగువ మానేరుకు జలకళ తెస్తాం..

ఎగువ మానేరుకు జలకళ తెచ్చి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా అభివృద్ధి చేస్తున్నామని ఎవరూ ఎన్ని అన్నా పట్టించుకోనవసరం లేదని, రాష్ట్రంలోనే సిరిసిల్ల నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతానని అన్నారు. మీ ఓట్లతో మీ దయతో ఎమ్మెల్యేగా.., మంత్రినయ్యాయని మీ రుణం తీర్చుకుంటానన్నారు. కాలువలు చూస్తున్నారని, గోదాములు కనిపిస్తున్నాయని రైతు కాలుమీద కాలేసుకొని రాజులాగా వ్యవసాయం చేసే విధంగా ప్రభుత్వం చేస్తుందన్నారు.. దేశచరిత్రలోనే ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా కేసీఆర్ ఆలోచన చేసి ఎకరానికి రూ 4 వేల చొప్పున రెండు పంటలకు రూ 8 వేలను ప్రభుత్వమే ఉచితంగా పెట్టుబడిగా యాసంగి నుంచే అందిస్తుందన్నారు. రైతులకు కులం లేదని పొలాలు ఉన్న అందరి రైతులకు పెట్టుబడి అందిస్తామన్నారు. నియోజకవర్గంలో రాబోయే జూన్ వరకు ఇంటింటికి ఆడపడచులకు గోస లేకుండా నల్లానీరు అందిస్తామన్నారు. యువత కోసం కొత్త పరిశ్రమలను తీసుకవస్తామని చదువుకున్న వారికి పరిశ్రమల్లో ఉపాధి కలిగించేవిధంగా ప్రత్యేక శిక్షణను అందిస్తామని అన్నారు. "రాజకీయాలు ఉంటాయని.. అనే వాళ్లు అంటారు... వాటిని పట్టించు కోవాల్సిన అవసరం లేదన్నారు. మన పని మనం చేసుకుంటూ ముందుకు పోదామన్నారు. ఎన్నికలు వచ్చిననాడు ఎవరూ మాపై ఏం మాట్లాడుతున్నారో గమనిస్తున్నారన్నారు. ఎవరూ ఏం చేస్తారో గమనించి ప్రజలు తీర్పును ఇస్తారని అన్నారు.



విత్తన బంతులు విసురుతున్న మంత్రి కేటీఆర్

మృత్యు శకటాలు

● ప్రజల ఉసురు తీస్తున్న ఇసుక లారీలు ● నెల తిరగక ముందే మరొక రైతు బలి
● జూలై 2న నేరెళ్లలో భూమయ్య.. ఆగస్టు 2న పోత్గల్‌లో శంకరయ్య మృతి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : ఇసుక లారీలు మృత్యు శకటాలుగా భయపెడుతున్నాయి. రాజన్న జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత ఇసుక లారీల వల్ల చాలా మంది ప్రమాదాలకు గురయ్యారు. గత నెల జూలై 2న జిల్లాలోని తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన భూమయ్య ఇసుక లారీ ఢీకొని మృతిచెందిన సంఘటనలో లారీలను దగ్ధం చేయడం 8 మందిని పోలీసులు ఆరెస్ట్ చేసి హింసాత్మక చర్యలకు గురి చేయడం తెలిసిందే.. జాతీయస్థాయిలో దీనిపై తీవ్ర చర్చ, దుమారం రేగింది. సరిగ్గా నెల తిరగకముందే బుధవారం నాడు ముస్తాబాద్ మండల పోత్గల్ గ్రామ పంచాయితీ పరిధిలోని గన్నెవానిపల్లెకు చెందిన గన్నె శంకరయ్య (60) అనే రైతు వ్యవసాయానికి సంబంధించిన పనులను పూర్తి చేసుకొని తిరిగి గ్రామానికి ద్విచక్రవాహనంపై తనకొడుకుతో కలిసి వస్తుండగా ఇసుక లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రైతు శంకరయ్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు.

ఇక బుధవారం ఉదయం సిరిసిల్ల మండలం చంద్రంపేట క్రాసింగ్ వద్ద ఇసుక లారీ ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. బస్సు దెబ్బతిన్నా అందులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బోయిన్‌పల్లి మండలం వర్ధవెల్లి వద్ద వెంకట్రావుపల్లె వద్ద సిమెంట్ లారీ ఢీకొని భార్యభర్తలు తీవ్రంగా గాయపడి భర్త రమేష్ మృతి చెందాడు. నేరెళ్ల వద్ద లారీలు ఆదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయాయి. ఇలా లారీలు మృత్యుశకటాలుగా తిరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. రాజన్న సిరిసిల్ల నుంచి కొదురుపాక,, చీర్లవంచ, చింతల్‌ఠాణా, మాన్వాడ, శాభాష్‌పల్లి ఇసుక రీచ్‌ల నుంచి రోజు 600 లారీలకు పైగా హైదరాబాద్‌కు, మిషన్‌భగీరథ పనులకు ఓవర్‌లోడ్‌లతో పరుగులు తీస్తున్నాయి.



వెంకట్రావుపల్లె వద్ద తీవ్రంగా గాయపడి మృతిచెందిన రమేష్



చంద్రంపేట చౌరస్తాలో లారీ ఢీకొనడంతో ధ్వంసమైన ఆర్టీసీ బస్సు

గడిచిన ఏడు నెలల కాలంలోనే మైనింగ్ అధికారులే 385 లారీలపై కేసులు నమోదు చేసి రూ.47.50 లక్షల జరిమానాలు వసూ లు చేశారు. ప్రతి రోజు ఇసుక లారీల వల్ల ఏదో ఒక ప్రమాదం, గాయాల సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇసుకలారీలే కాకుండా ఇతర వాహనాల వల్ల జిల్లా ఏర్పడిన తర్వాత 125 ప్రమాదాలు జరుగగా, 52మంది వరకు మృతి చెందారు. జిల్లాలో ప్రమాద సంఘటనలు జరుగుతున్న క్రమంలో ఎలాంటి చర్యలు లేకపోవడం తీవ్ర ఆరోపణలకు దారితీస్తోంది.

అక్రమ రూటులో లారీ

గన్నెవానిపల్లె వద్ద బుధవారం ఇసుక లారీ ఢీకొని శంకరయ్య అనే రైతు మృతిచెందాడు. అక్రమ రూటులో పల్లెల మీదుగా ఇసుకలారీ ఇసుకను తీసుకొని వెళ్తుండగానే ఈ ప్రమాదం చోటు చేసుకోవడం గమనర్హం. బోయిన్‌పల్లి మండలం కొదురుపాక వద్ద ఇసుక రీచ్ నుంచి ఏపీ 31 ఎక్స్ 0097 గల లారీలో ఇసుకను తీసుకొని సిరిసిల్లకు చెందిన డ్రైవర్ పరకాల శ్రీనివాస్.. సిరిసిల్ల నేరెళ్ల, జిల్లెల్ల, సిద్ధిపేట మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే రూట్ అనుమతి ఉంది. నేరెళ్లలో ఇసుకలారీలపై ఆందోళన ఏర్పడ్డ క్రమంలో తంగళ్లపల్లి మండెపల్లి, సేవాలాల్ తండా, పోత్గల్ మీదుగా సిద్ధిపేటకు వెళ్లడానికి రూట్ మార్చారు. కానీ ఈరోజు ముస్తాబాద్ నుంచి శంకరయ్య పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా లారీ ఢీకొట్టింది. శంకరయ్య తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో ఇసుకలారీలపై మరోసారి ప్రజాగ్రహం వ్యక్తం అవుతోంది.

మంత్రి పర్యటన రోజే మరొకరు బలి

ఇసుక అక్రమ లారీలపై జిల్లాలో ఆందోళనలు జరగడమే కాకుండా మంత్రి కేటీఆర్ స్పందించడం లేదని ఆరోపణలు వస్తున్న క్రమంలోనే మరో ప్రమాదం చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. మంత్రి కేటీఆర్ వీర్నపల్లి మండల కేంద్రంలో అభివృద్ధి పనుల శంఉస్థాపనలో ఉండగానే తన నియోజకవర్గలోనే గన్నెవానిపల్లెలో ఇసుక లారీ ఢీకొని శంకరయ్య మృతి చెందడం మరో విషాదానికి దారితీసింది.

చిట్టీల్స్

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..




మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14


స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించేవారు - 1




విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93





లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48

విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ....
2. లఆస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45

PVR 10.10,1.35,4.10,7.35,10.45

PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00

PVR 10.10,12.45,4.20,7.15,10.50

PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00

INOX 10.10,1.20,4.20,7.20,10.30

INOX 10.00,3.50,6.50,10.00

Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50

Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45

Cinépolis 10.00,4.20,7.20,10.40

Cinépolis 10.00,4.20,7.40,10.40

Cinépolis 10.10,4.10,7.30,10.45

TIVOLI సికింద్రాబాద్ - 10.40,1.40,4.30

Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30

10.00,4.20,7.30,10.20

ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్

ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25

- 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX - 10.30,4.30,7.40,10.40

ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35

ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30

ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15

Cinetown ఎ/సి - మియాపూర్ 11.00

MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

ASIAN - చింతల్ 11.15,6.30

ASIAN - 10.30,4.25,6.55,10.30

GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినిమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల

లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్
శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి

సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల
అన్నపూర్ణ - ముల్కనూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్

సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR 10.05,12.55,4.10,7.25,10.40
PVR 10.00,1.05,7.20,11.00
PVR 10.30,1.05,4.10,7.25,10.40
PVR 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemax AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemax SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00,6.00
MULTIPLEX 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
